# మన గ్రామాలు దేశానికే రోల్ మోడల్

- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి
- హరిపురంలో జీపీ బిల్డింగ్ నిర్మాణానికి శంకుస్థాపన

ఓదెల, అక్టోబర్ 7: తెలంగాణలోని గ్రామాలు దేశానికి రోల్‌మోడల్‌గా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి తెలిపారు. హరిపురంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20లక్షలతో గ్రామపంచాయతీ కార్యాలయం నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆలోచన విధానంతో గ్రామాల్లో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు సమాకూరినట్లు వివరించారు. చిన్న గ్రామాలను పంచాయతీలు చేసి కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. మన పల్లెలు అనేక



ఓదెల: హరిపురంలో జీపీ బిల్డింగ్‌కు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

అవార్డులు తీసుకుని దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని వివరించారు. ఇక్కడ సర్పంచ్ గుండేటి మధుయాదవ్, ఎంపీటీసీ గోపు లావణ్య-నారాయణరెడ్డి, పెద్దపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ ఐరెడ్డి వెంకటరెడ్డి, డైరెక్టర్ అమ్ముల భిక్షపతి, ఉపసర్పంచ్ గ్యారవేని నాగరాజు, పోలపెల్లి బుచ్చిరెడ్డి, పోతుగంటి రాజుగౌడ్, రామరాజు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిపై ఎస్సీ, ఎస్టీ కేసు

ఓదెల, అక్టోబర్ 7: మండలంలోని ఓ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న రాజుపై ఎస్సీ, ఎస్టీతో పాటు లైంగిక వేధింపుల చట్టం కింద కేసు నమోదు చేశామని పొత్కపల్లి ఎస్ఐ శ్రీధర్ తెలిపారు. మహిళ ఉపాధ్యాయురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కానిస్టేబుల్‌గా గిరిజన యువకుడు



సంజీవ్

ఓదెల, అక్టోబర్ 7: మండలంలోని లంబాడి తండా గ్రామానికి చెందిన గుగులోతు సంజీవ్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. సంజీవ్ తల్లిదండ్రులు రెడ్డి-రాజమ్మ వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. ఎలాంటి కోచింగ్ లేకుండానే సంజీవ్ ఓపెన్ కోటలో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించినట్లు తెలిపారు. స్వరాష్ట్రంలో తనకు ఉద్యోగం రావడంపై తల్లిదండ్రులతో పాటు సంజీవ్ సంతోషం వ్యక్తం చేశారు. పేద కుటుంబానికి చెందిన యువకుడు కానిస్టేబుల్‌కు ఎంపికవడంపై తండావాసులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆర్‌బీఎస్ మండలాధ్యక్షుడికి సన్మానం

కమాన్‌పూర్, అక్టోబర్ 7: మండలంలోని రొంపికుంట గ్రామంలో శనివారం రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు గడప కృష్ణమూర్తిని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సన్మానించారు. ఇటీవల ఆర్‌బీఎస్ మండలాధ్యక్షుడిగా నియమితులై శనివారం రొంపికుంట గ్రామానికి వచ్చిన సందర్భంగా కృష్ణమూర్తిని సన్మానం చేశారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడారు. తన ఎంపికకు సహకరించిన ప్రజాప్రతినిధులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు కిషన్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, కొయ్యడ రవి, బాద్రపు మల్లేశ్, కమ్మగోని భాస్కర్, శ్రీను, కొంరయ్య, కనకయ్య, జంగిలి రాములు, చంద్రయ్య, రవికుమార్, సంపత్, కనకయ్య, శ్రీను, కొండి రవి, రాయల్లు, ఆర్‌బీఎస్ సభ్యులు తదితరులున్నారు.

## జూలపల్లి పెద్దమ్మ ఆలయంలో చోరీ

కమాన్‌పూర్, అక్టోబర్ 7: మండలంలోని జూలపల్లి గ్రామంలోని మల్లికార్జుననగర్‌లో గల పెద్దమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం రాత్రి చోరీ జరిగింది. ఆలయంలోని హుండీని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లి రూ.20వేలు చోరీ చేశారు. హుండీని కొద్ది దూరంలో పడేశారు. ఉదయం గ్రామస్థులు గమనించి చోరీ జరిగినట్లు గుర్తించారు. ఆలయ కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ఈవీఎంల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్


పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 7: ఎన్నికలకు సంబంధించిన ఈవీఎంల భద్రత విషయంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ అన్నారు. జిల్లాకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గల ఈవీఎంలు భద్రపర్చిన గోదాంను శనివారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈవీఎంలు భద్రపర్చిన గోదాం తాళాలు సీలు చేసిన దృశ్యాలను పరిశీలించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సంబంధిత అధికారులు తాళాలు, సీల్ తీసి గది లోపలికి వెళ్లి ఈవీఎం యంత్రాలు, వీవీ ప్యాట్లను, గదుల్లో సీసీ కెమెరాలు పని చేస్తున్న తీరును పరిశీలించారు. ఈవీఎంలున్న గదులను తనిఖీలు చేసిన కలెక్టర్ మళ్లీ యథావిధిగా తాళాలు వేసి సీల్ చేయించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ మాట్లాడారు. ఈవీఎం గోదాం పరిసరాలను శుభ్రంగా ఉండే లా చూడాలని, అనుమతులు లేనిది ఎవరిని లోపలికి అనుమించరాదని అన్నారు. ప్రతి మూడు నెలలకొకసారి తనిఖీలు చేపడుతామని అన్నారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రాజమౌళి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు బండి ప్రకాశ్, నాయిబ్ తహసీల్దార్ ప్రవీణ్, సాంకేతిక సిబ్బంది, వివిధ పార్టీల ప్రతినిధులు ఉన్నారు.

## బతుకమ్మ చీరెల పంపిణీ

కాల్వశ్రీరాంపూర్, అక్టోబర్ 7: మండలంలోని జాఫర్‌ఖాన్‌పేటలో సర్పంచ్ దొమ్మటి శ్రీనివాస్ మహిళలకు శనివారం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడారు. సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు అందరూ సంతోషంగా ఉండాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ తెలంగాణ ఆడపడుచులకు అండగా నిలిచి, చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ పింపించిన బతుకమ్మ చీరెలను సంతోషంగా స్వీకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్బీఎస్ కో-ఆర్డినేటర్ ఆదె చంద్రయ్య, వార్డు సభ్యులు, తదితరులు ఉన్నారు.

### 20వ డివిజన్‌లో

జ్యోతినగర్(రామగుండం), అక్టోబర్ 7: తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న బతుకమ్మ చీరెలను శనివారం రామగుండంలోని 20వ డివిజన్‌లో డివిజన్ కార్పొరేటర్ కన్నూరి సతీశ్‌కుమార్ పంపిణీ చేశారు. డివిజన్‌లోని రైల్వేస్టేషన్ ఏరియా, మల్యాలపల్లిలో మహిళలకు బతుకమ్మ చీరెలను అందజేశారు. ఇక్కడ మున్సిపల్ సిబ్బంది ఎం పెద్దయ్య, డీ మునీశ్వరి, రేషన్ డీలర్లు పీ సత్యనారాయణ, కే రాజన్నతో పాటు కే మల్లేశ్, కేకే స్వామి ఉన్నారు.



కాల్వశ్రీరాంపూర్: జాఫర్‌ఖాన్‌పేటలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ శ్రీనివాస్



జ్యోతినగర్(రామగుండం): బతుకమ్మ చీరలను అందజేస్తున్న కార్పొరేటర్ సతీశ్‌కుమార్

# కొత్తగా ఎంపికైన కానిస్టేబుళ్లకు సన్మానం

ధర్మారం, అక్టోబర్ 7: మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పుట్ట రవికుమార్ కానిస్టేబుల్‌గా, కోమటిరెడ్డి సివిల్ కానిస్టేబుల్‌గా, సౌమ్య ఏఆర్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. దీంతో సర్పంచ్ కోమటిరెడ్డి లలిత, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జీపీ పాలకవర్గం కానిస్టేబుల్‌గా ఎంపికైన అభ్యర్థులను, వారి తల్లిదండ్రులను జీపీ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఘనంగా సన్మానించారు. పీసీలుగా ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణంగా ఉందని సర్పంచ్ లలిత, ఏఎంసీ చైర్మన్ బుచ్చిరెడ్డి వారిని అభినందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అజ్మీరా రవినాయక్, జీపీ కార్యదర్శి రమేశ్, కారోబార్ సామరవికిరణ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కోమటిరెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



గోదావరిఖని: సన్మానిస్తున్న జీఎం చింతల శ్రీనివాస్

గోదావరిఖని, అక్టోబర్ 7: సింగరేణి ఆర్జీ-1 సేవా సమితి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు పోలీస్ కానిస్టేబుల్ ఉచిత శిక్షణ ఇవ్వగా, అందులో 11 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈమేరకు శనివారం జీఎం కార్యాలయంలో వారిని జీఎం చింతల శ్రీనివాస్ సన్మానించారు. కార్యక్రమంలో ఏజీఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, సంక్షేమాధికారి హనుమంత రావు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, వీరారెడ్డి, సంపత్, తిరుపతి, మేడి తిరుపతి తదితరులున్నారు.

## మల్లికార్జునస్వామి ఆలయ పాలకవర్గం నియామకం



మల్లేశ్‌యాదవ్, చైర్మన్

ఓదెల, అక్టోబర్ 7: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఓదెల మల్లికార్జునస్వామి ఆలయ ధర్మకర్తల పాలకవర్గాన్ని దేవాదాయ శాఖ ప్రకటించింది. గతంలోని పాలకవర్గంలోని ముగ్గురు సభ్యులను మార్పు చేసి నూతన పాలకవర్గాన్ని నియమించారు. కాగా చైర్మన్‌గా గతంలో పని చేసిన పెద్దపల్లి జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది, యాదవ సంఘం జిల్లా నాయకుడు మేకల మల్లేశ్‌యాదవ్ పేరును ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ప్రకటించారు. ధర్మకర్తల మండలి సభ్యులుగా ఆరెల్లి మొండయ్యగౌడ్ (కనగర్తి), డాక్టర్ దాసరి రాజన్న (పొత్కపల్లి), కనికిరెడ్డి సతీశ్ (ఓదెల), మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్ (మడక), చింతం వెంకటస్వామి (ఓదెల), పరుపాటి నరేందర్‌రెడ్డి (ఇందుర్తి), రౌతు స్వర్ణలత (జీలకుంట), మూడెత్తుల శ్రీనివాస్ (తారుపల్లి), బత్తుల రమేశ్ (పెద్దపల్లి), రాపర్తి మల్లేశ్‌గౌడ్ (కొమిరె), కర్రె కుమారస్వామి (కనుకుల), గంప కిషోర్ (పెద్దపల్లి), చింతం మొగిలి (ఓదెల), ఎక్స్ అఫిసియో సభ్యుడిగా ఆలయ ప్రధాన అర్చకుడు దూపం వీరభద్రయ్యను నియించారు. వీరు సోమవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కమాన్‌పూర్, అక్టోబర్ 7: మండలంలోని రొంపికుంట గ్రామానికి చెందిన గన్నెవరపు సమ్మయ్యకు రూ.1,25,000 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును శనివారం బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. సమ్మయ్య అనారోగ్యంతో ప్రైవేటు హాస్పిటల్‌లో వైద్యం చేయించుకుని సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం కోసం జడ్పీ చైర్మన్ పుట్ట మధు సిఫారసుతో దరఖాస్తు చేసుకున్నాడు. దీంతో సమ్మయ్యకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, నాయకులు కొయ్యడ రవి, బాద్రపు మల్లేశ్, కమ్మగోని భాస్కర్, శ్రీను, అనిల్, గన్నెవరపు కొంరయ్య, కనకయ్య, రాములు, చంద్రయ్య, కొయ్యడ రవి, సంపత్, కనకయ్య, రవి, రాయమల్లు ఉన్నారు.

## నాగెపల్లిలో సీసీ కెమెరాల ఏర్పాటుకు జీపీ నిధులు

రామగిరి, అక్టోబర్ 7: మండలంలోని నాగెపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సర్పంచ్ కొండవేన ఓదెలుయాదవ్ గ్రామ పంచాయతీ నిధుల నుంచి రూ.50వేలు రామగిరి ఎస్ఐ కటికె రవి ప్రసాద్‌కు అందజేశారు. ఈమేరకు గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పలు వాడల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎస్ఐ, సర్పంచుకు సూచించారు. దీంతో సర్పంచు గ్రామ పంచాయతీ నుంచి నిధులను మంజూరు చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చిట్టంపల్లి అనిల్, గద్దల శంకర్, వేగోలపు శ్రీనివాస్, కార్యదర్శి సంతోశ్, కొండవేన ప్రభాకర్, చంటి, వావిలాల రాజు, శేఖర్ తదితరులున్నారు.

## ఘనంగా ప్రభుత్వ కళాశాల ప్రెషర్స్ డే

ముత్తారం, అక్టోబర్ 7: ముత్తారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులు ప్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు సీనియర్లు స్వాగతం పలికారు. వేడుకల్లో విద్యార్థుల ఆటపాటలు, మిమిక్రీ పలువురుని అలరించాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్కే లయక్ అలీ మాట్లాడారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు విద్యతో పాటు ఇతర రంగాలపై కూడా ఆసక్తి కలిగి ఉండాలన్నారు. కళాశాల నుంచి బదిలీ అయిన అధ్యాపకులను, నూతనంగా బదిలీపై వచ్చిన అధ్యాపకులను సన్మానించారు.

## బాధితులకు ఎన్నారై ఆర్థిక సాయం

ధర్మారం,అక్టోబర్7: ధర్మారం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ (కెనడా) కొలుముల దామోదర్ యాదవ్ తన ఫౌండేషన్ ద్వారా ఇద్దరు బాధితులకు రూ.15 వేల ఆర్థిక సాయం అందించి అండగా నిలిచారు. ధర్మారం మండలం చామనపల్లి చెందిన సుందరగిరి రాజుకు డెంగీ జ్వరం రావటంతో ప్లేట్‌లెట్లు పడిపోయి తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. కరీంనగర్‌లోని ఓ దవాఖానలో చేరగా, బాధితుడు ప్లేట్‌లెట్లు కొనలేని స్థితిలో ఉన్నాడు. విషయం తెలుసుకున్న దామోదర్ తన ఫౌండేషన్ ద్వారా రూ. పది వేలను శుక్రవారం రాత్రి ఫౌండేషన్ ఇన్‌చార్జి వేల్పుల నాగరాజు ద్వారా బాధితుడి తండ్రికి అందజేశారు. అలాగే ధర్మారం మండలం నంది మేడారం గ్రామానికి చెందిన బొడ్డు వెంకమ్మ అనారోగ్యంతో మరణించడంతో అంత్యక్రియల కోసం ఆమె మనవడు బొడ్డు ప్రశాంత్‌కు రూ.ఐదు వేల ఆర్థిక సాయాన్ని అందించారు.

## ముత్తయ్య నేత్ర దానం

రామగిరి, అక్టోబర్ 7: మండలంలోని సెంటినరీ కాలనీలోని శ్రీలంక క్వార్టర్స్‌కు చెందిన ఐలి ముత్తయ్య(80) ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపాడు. ముత్తయ్య కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. ఆయన కోరిక మేరకు కుటుంబసభ్యులు నేత్రదానం చేయడానికి అంగీకరించారు. సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ఆధ్వర్యంలో టెక్నీషియన్ ఆరీఫ్ సహకారంతో ముత్తయ్య నేత్రాలు సేకరించి హైదరాబాద్‌కు పంపించారు.